



నేటి దినపత్రిక

# సూర్య

అన్నమయ్య

www.suryaa.com

శనివారం 4 అక్టోబర్ 2025

పేజీలు 8


### ములకలచెరువులో

# 1.75 కోట్ల నకిలీ మద్యం సీజ్..

➲ 9 మంది మద్యం తయారీదారులు అరెస్ట్ ➲ ఎక్సైంజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న నకిలీ మద్యం స్థావరాన్ని ఎక్సేంజ్ పోలీస్ అధికారులు గుట్టు రట్టు చేశారు. రూ. 1. 75 కోట్ల రూపాయల విలువ చేసే నకిలీ మద్యాన్ని వాటిని తయారు చేసే పరికరాలను, నకిలీ మద్యం తయారు చేస్తున్న 9 మందిని, నకిలీ మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న ఓ బ్రాందీ షాపు యజమాని, ఓ బెల్ట్ షాపు నిర్వహిస్తున్న నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎక్స్చేంజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పత్రికలకు వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. ములకలచెరువు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద గతంలో డాబా నిర్వహించేవారు. గత సంవత్సర కాలంగా డాబా సక్రమంగా జరగకపోవడంతో డాబాను బ్రాందీ షాపు గోడౌన్ కు వాడుకుంటున్నారు. అయితే గోడౌన్లో నకిలీ మద్యం తయారు చేస్తూ బ్రాందీ షాపుల కు సరఫరా జరుపుతూ భారీగా నకిలీ మద్యం అమ్మకాలు జరుపుతున్నట్లు ఎక్సైజ్ శాఖకు సమాచారం రావడంతో, గత మూడు రోజుల నుండి తంబళ్లపల్లి నియో జక వర్గంలోని ములకలచెరువు పరిసర ప్రాంతాలలో



మిగతా 2లో

### కుడమలూరు శివాలయంలో

# చమర్తి చండీ హెూమం



- ✦ టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి ప్రత్యేక పూజలు
- ✦ ఘనంగా లక్ష్మిగణపతి,మృత్యుంజయ చండీహెూమం
- ✦ పూజల్లో పాల్గొన్న మండల ప్రజలు
- ✦ శివనామస్మరణంతో మారుమ్రోగిన కుడమలూరు శివాలయం

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి పంచాయతీ కుడమలూరు గ్రామం సరిహద్దుల్లో అతి పురాతనంగా వెలిసి ఉన్న శ్రీ కామాక్షమ్మ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో రాజంపేట నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చమర్తి. జగన్మోహన్ రాజు, కుటుంబ సమేతంగా శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఏలేశ్వరం బాల గురు నాథ శర్మ( బాలు స్వామి) పర్య వేక్షణలో అదనపు అర్చకులు గణపతి పూజ, ఆలయ స్వస్తి పుణ్యా వాచనము, రుత్వి కరణము, స్వామి అమ్మవార్ల ప్రధాన కలశ స్థాపన, వాస్తు, వరుణ కలశ స్థాపన పరమేశ్వరునికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం నిర్వ హించడం జరిగింది. నేటి తెల్ల వారుజామున 4:00 గంటల

మిగతా 2లో

## ఎంజీపురం క్రికెట్ టోర్నమెంట్ విన్నర్స్ చింతరాజుపల్లి జట్టు

**విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన టిడిపి సీనియర్ నాయకులు కొండూరు శరత్ కుమార్ రాజు**



**రాజంపేట, మేజర్న్యూస్ :** రాజంపేట మండల పరిధిలోని మదన గోపాలపురం రోడ్డులోని రాజు స్వగృహ ఎదురుగా ఉన్న క్రీడమైదానంలో 26వ తేదీ నుంచి 03వ తేది వరకు నిర్వహించిన ఎంజీపురం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో శుక్రవారం ఫైనల్ మ్యాచ్లో చింతకాయలపల్లి జట్టు, ఎంజీ పురం జట్టులు పోటా పోటీగా ఆడిన ఈ మ్యాచ్లో

మిగతా 2లో



## వరుస దొంగతనాలతో రైల్వే కార్మికుల బెంబేలు..

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని నాగిరెడ్డి పల్లి రైల్వే కాలనీ లో నివాసం ఉండే కార్మికుల ఇండ్లలో మూడు రోజుల ముందు వరుస దొంగతనాల జరిగాయి అని అక్కడ నివాసం ఉండే భాడితుడు ఋషి అనే రైల్వే కార్మికుడు ఇచ్చిన సమాచారం మేరకు..మేము ఉద్యోగ నిమిత్తం వెళ్లే న సమయంలో మా ఇంటి లోని విలువైన వస్తువులు దొంగలించడం జరిగిందని, మా పక్క ఇంట్లో ఒక ద్విచక్ర వాహనం కూడా పోయింది. ఆ విషయాన్ని మాకు అందు బాటులో ఉన్న ఆర్ పియఫ్. ( రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ) సిబ్బంది సమాచారం ఇచ్చాము. వాళ్ళు ఇంతవరకు మా ఇంటి వద్దకు వచ్చి ఎలా జరిగిందని విచారణ కూడా చేయలేదు. నేను వెళ్లి మళ్ళీ వాళ్ళను మా కంప్లేట్ చూసారా

మిగతా 2లో



బాధితుడు ఋషి (ఫైల్ ఫోటో)



తన ఇంటి తాళం పగలగొట్టి దృశ్యం

- ❍ ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఆర్పియఫ్ సిబ్బంది
- ❍ వరుసగా మూడు చోట్ల దొంగతనాలు
- ❍ ఇంట్లో లేని సమయం చూసి దోపిడీ
- ❍ రైల్వే కార్మికులు ఫిర్యాదుకు దొరకని పరిష్కారం

# ఎంజీపురం క్రికెట్ టోర్నమెంట్ విన్నర్స్ చింతరాజుపల్లి జట్టు

విన్నర్స్‌గా చింతకాయల పల్లి జట్టు విన్నర్స్ నిలచాగా ఎంకి పురం జట్టు రన్నర్స్ నిలిచింది ఈ టోర్నమెంట్ విన్నర్స్‌కు 30,000 రన్నర్స్‌కు 15,000 తెలుగుదేశం సీనియర్ నాయకులు,శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్,వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ ఉపాధ్యక్షులు,న్యాయ వాదుల సంఘ మాజీ అధ్యక్షులు కొండూరు శరత్ కుమార్ రాజు బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా కొండూరు శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో 14టీమ్‌లు పాల్గొన్నాయని 14టీమ్ లలో కెల్ల అత్యుత్తమ ప్రతిభ కనబరచి విన్నర్స్,రన్నర్స్ గా చింతకాయలపల్లి,ఎంజీపురం జట్లు నిలిచాయాన్నారు విన్నర్స్,రన్నర్స్‌గా నిలిచిన జట్ల క్రీడాకారులను అభినం దించారు సంక్రాంతికి ఈ క్రీడ మైదానంలోనే ఎంజీపురం క్రికెట్ నిర్వా హకులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించాలని విన్నర్ బహుమతి స్పాన్సర్ చేస్తానన్నారు.ఆ టోర్నమెంట్ లో ఎంజీ పురం జట్టు విన్నర్ గా నిలిచేం దుకు ఇప్పటి నుంచి ప్రాక్టీస్ చేయాలన్నారు.ఎంజీ పురం టోర్న మెంట్ నిర్వాహుకులు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ నిర్వహించేందుకు సహక రించిన కొండూరు శరత్ కుమార్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వరుస దొంగతనాలతో రైల్వే కార్మికుల బెంబేలు..

అని అడగగా వారు మా ఎస్ఐ లేరు అని వచ్చిన తరవాత చూస్తాం అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం జరిగింది అని వాపోయారు. వరుసగా రెండు, మూడు చోట్ల దొంగతనాలు జరిగిన ఏ మాత్రం పట్టించుకునే స్థితిలో ఆర్. పి. యఫ్. ( రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ) సిబ్బంది లేరని అంటు న్నారు. మాకు రక్షణ లేని చోట మేము ఎలా పని చేయాలి అని అతను అంటున్నాడు. ఇదే విషయాన్ని బయట ఉన్న పోలీస్( సివిల్ పోలీస్ ) లకు సమా చారం ఇచ్చాము. మేము మీ రైల్వే కాలనీ లోనికి నేరుగా వచ్చే అనుమతి లేదని ఆర్. పి. యఫ్. కేసు నమోదు చేసి మాకు సమాచారం ఇచ్చి విచారణ ఆదేశాలు ఇస్తే చూస్తాం అన్యడం జరిగింది. మరి మా సమస్య ఎవరికి చెప్పాలి , మాకు సరైన భద్రత కల్పించేది ఎవరు అని వారు అంటున్నారు. వేచి చూడాలి రైల్వే అధికారులు ఎలా స్పందిస్తారో.. రైల్వే కార్మికుల భద్రత పై ముందుకు సాగుతారో ..?

# కుడమలూరు శివాలయంలో చమర్తి చండీ హోమం



నుంచి అగ్ని ప్రతిష్టాపన, లక్ష్మీ గణపతి హోమం, మృత్యుంజయ హోమం, చండీ హోమం, సుదర్శన హోమం, పూర్ణాహుతి, ఆశీర్వచనం నిర్వహించి భక్తులకు ఆలయ ప్రవేశం తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. పై కార్యక్రమాలను తిలకించుటకు మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ప్రవేశం గావించి కార్యక్రమాల్లో పాల్గొని మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా శివనామ స్మరణతో మార్మోగింది.



# ములకలచెరువులో 1.75 కోట్ల నకిలీ మద్యం సీజ్..

ఎక్సైజ్ సిబ్బంది సంచరిస్తూ నకిలీ మద్యం తయారు చేస్తున్న గోడౌన్ పై శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా దాడి చేశారు. ఈ దాడిలో నకిలీ మద్యం తయారు చేస్తున్న తమిళనాడుకు చెందిన నలుగురు, విశాఖపట్నం చెందిన ఒకరు, ఒరిస్సాకు చెందిన ఇద్దరు, నర్సీపట్నం కు చెందిన ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా పిటిఎం మండలంలో నిర్వహిస్తున్న ఆంధ్ర వైన్స్ షాపులు ఈ నకిలీ మద్యం బాటలను గుర్తిం చడంతో మద్యం షాపు యజమాని, టిడిపి నాయ కుడు సురేంద్రనాయుడుని ఎక్స్చేంజి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా గోడౌన్లో ఉన్నటువంటి స్పిరిట్ క్యాన్లు, మిషన్లు, మద్యం బాటళ్లకు అతికిచ్చే లేబుల్ పేపర్లను,స్వాధీనం చేసు కున్నారు. తయారుచేసిన నకిలీ మద్యాన్ని సరఫరా చేసే బొలోరో వాహనాన్ని ఎక్స్చేంజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గోడౌను సీజ్ చేశారు. ఈ



సందర్భంగా ఎక్స్చేంజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. చాలా రోజులుగా ఈ గోడౌన్ లో నకిలీ మద్యం జరుగుతున్నట్లు తెలిపారు. అనేక బ్రాందీ షాపులకు ఈ నకిలీ మద్యం సరఫరా అవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని మద్యం షాపులను ఈ ప్రాంతంలో సోదాలు నిర్వహించగా, పిటీఎం మండలంలోని ఆంధ్ర వైన్స్ దుకాణంలో నకిలీ మద్యం దొరకడంతో షాపును యజమాని సురేంద్ర నాయుడుని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు అదే విధంగా ములకల చెరువులోని ఓ వైన్ షాప్ కు యజమానిని కూడా అదుపులోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున జరుగుతున్న నకిలీ మద్యంపై మరిన్ని సోదాలు దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులలో పెద్ద ఎత్తున నకిలీ మద్యం అమ్మకాలు జరుపుతు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నకిలీ మద్యం దారులపై కొరడా ఝులిపించకపోతే మద్యం సేవించే ప్రజలు నష్టాల ఊబిలో కురుకుపోయి ప్రమాదం ఉంది. ఈ దాడులలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు ఎక్స్చేంజ్ సూపర్నెంట్ అన్నమయ్య జిల్లా మధుసూదన్, ఏ ఈ ఎస్ జోగేంద్ర, సిఐలు నీలకంఠేశ్వర్ రెడ్డి, కిషోర్, జహీర్ అహ్మద్, డిటిఎఫ్ సిఐ ఎల్లయ్య, ఎస్సైలు జబీబుల్లా, సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనర్లకి వాహనాలిస్తే కఠినచర్యలు తప్పవు

– తల్లిదండ్రులకు డీఎస్పీ మహేంద్ర కౌన్సెలింగ్ – 110 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రతను,ప్రజల ప్రాణాలను కాపాడే ఉద్దేశం తో అన్నమయ్య జిల్లా పోలీసులు కీలక చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజన్‌లో మైనర్ల డ్రైవింగ్‌పై గత మూడు రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.మదనపల్లె డీఎస్పీ ఎస్.మహేంద్ర పర్యవేక్షణలో 110 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.18 ఏళ్లలోపు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం,రాష్ డ్రైవింగ్,స్టంట్స్ చేయ డం వంటి సంఘటనలు పెరిగడంతోపాటు వాహ నాలలో సైలెన్సర్ ఆల్టరేషన్లు,బాడీ మాడిఫికేషన్లు వంటి అక్రమ మార్పులు చేసి,రోడ్లపై ప్రమా దకరంగా ప్రవర్తిస్తుండడంతో రోడ్డు ప్రమాదాలకు దారితీస్తోంది.ఈ నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగి,అమూల్యమైన ప్రాణనష్టం జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ఈ కఠిన చర్యలు తీసు కున్నారు.శుక్రవారం స్వాధీనం చేసు కున్న వాహ నాలకు సంబంధించిన మైనర్లను,వారి తల్లిదండ్రు లను డీఎస్పీ కార్యాలయానికి పిలిపించి, డిఎస్పీ ఎస్.మహేంద్ర ప్రత్యేక కౌన్సెలింగ్ సెషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లా డుతూ మైనర్ డ్రైవింగ్ చేయడం మోటార్ వెహికిల్స్ యాక్ట్ ప్రకారం నేరమని,మైనర్ వాహ నం నడిపితే,ఆ వాహన యజమానులైన తల్లి దండ్రులపై కేసులు నమోదు చేసి భారీ జరి మానాలు విధించడం జరుగుతుందని హెచ్చరిం చారు.అక్రమ ఆల్టరేషన్లు చేసిన వారిపై కేసులు నమోదవుతాయని,మైనర్లు ప్రమాదానికి కారకులైతే బీమా చెల్లదని,ప్రమాదంలో నష్టపోయిన వారికి పరిహారం పొందే అవకాశం ఉండదని తెలిపారు. అనుభవం లేని రాష్ డ్రైవింగ్ వల్ల వాహనం నియంత్రణ తప్పి ప్రాణాంతక ప్రమాదాలు జరుగు తాయని,మైనర్ల నిర్లక్ష్యం వల్ల డ్రైవర్ మాత్రమే కాకుండా,పాదచారులు,ఇతరులు కూడా బలవుతా రనివివరించారు.చిన్నవయసులో జరిగే ప్రమాదా లు శాశ్వత దివ్యాంగత్వానికి లేదా ప్రాణ నష్టానికి దారితీస్తాయని, మైనర్లకు వాహ నాలు ఇవ్వడం తల్లిదండ్రుల నిర్లక్ష్యంగా పరిగణిం చబడుతుందని, పిల్లలకు చట్టబద్ధమైన వయసు వచ్చేవరకు వాహనాలు ఇవ్వకుండా కఠిన పర్య వేక్షణ వహిం చాలని సూచించారు.ఈ కార్యక్ర మంలోవన్‌టౌన్ సిఐ,మహ్మద్‌రఫీ,ఎస్ఐలు అన్సర్ భాష,రహీముల్లా, దిలీప్ కుమార్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ముగిసిన దసరా ఉత్సవాలు

– శ్రీ ధనలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు – విజయదశమి రోజున ప్రత్యేక హోమాలు,పూర్ణాహుతి పూజలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు విజయదశమి వేడుకలు ఆధ్యాత్మిక పండుగ వాతావరణంలో వైభవంగా ముగిశాయి.ఆర్య వైశ్యా సంఘం మరియు అనుబంధ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో వేడుకల్లో గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ ధనలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు శోభాయమానంగా దర్శనమిచ్చారు.అలాగే పెద్ద ఎత్తున భక్తులు,పుర ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకుని కృపా కటాక్షానికి పాత్రులయ్యారు.ఆలయ ఉత్సవ కమిటీ భక్తులందరికి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.దసరా వేడుకలను పురస్క రించుకొని ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులతో వెలుగొందింది.ప్రతి రోజు ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు నిత్య పూజలు, హోమాలు,అభిషేకాలు కొనసాగాయి.అలాగే అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.విజయదశమి రోజు అమ్మవారు శ్రీ ధనలక్ష్మి ఆలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా కరెన్సీ నోట్లతో ఆలయంలో గర్భ గుడితోపాటు, ఆలయం ప్రాంగణం మొత్తం అలంకరించారు. దీంతో భక్తులు ఆలయాన్ని సందర్శించి,అమ్మవారి వైభవాన్ని చూసి తరించారు.అదేక్రమంలో ఆర్య వైశ్య సంఘం ఆర్యవైశ్య అనుబంధ సంఘాల సం యుక్త ఆధ్వర్యంలో ధాత్రి పూజ,ధాత్రి హోమం బోయకొండ మార్గంలో గల ఆర్యవైశ్యా వనం నందుఘనంగానిర్వహించారు.దీంతో శరన్నవరాత్రి వేడుకలు ముగిశాయి.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పూనగంటి ఓం ప్రకాష్ మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి వేడుకలను విజయ వంతం చేయడంలో సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులోను ఇదేవిధంగా అందరితో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామ న్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి దేవతా సతీష్,కోశాధికారి సూరే గిరిధర్ మరియు జయం ప్రవీణ్,బిజెపి నాయకులు యల్లంపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సమర్ధత,విధేయతకు పట్టం కట్టిన వైఎస్సార్సీపీ అధిష్టానం

▪ వైకాపా స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరుగా షమీమ్ అస్లాం ▪ పార్టీకి అందించిన విశేష సేవలకు లభించిన గౌరవం ▪ పూర్వవైభవానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పార్టీకి అందించిన విశేష సేవలను గుర్తిస్తూ అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన గుండ్లూరు షమీమ్ అస్లాంను వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరుగా పార్టీ ఆదిష్టానం నియమించింది.ఈ మేరకు గురువారం రాత్రి నియామకపు ఉత్తర్వులు జారీ చేసింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డితో కలసి ఆనాడు కాంగ్రెస్ పార్టీకి,ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డితో కలసి వైఎస్ఆర్సిపిలో నేడు అందించిన విశిష్ట సేవలను గుర్తించి,స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరుగా స్థానం కల్పించడం జరిగింది. దీనిపై ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలపడంతోపాటు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారు.ఆనాడు తండ్రితో నేడు తనయుడుతో కొనసాగుతున్న మహిళా రాజకీయ నాయకురాలిగా జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా ఉనికిని చాటుతూ గుర్తింపు పొందారు.1995వ సంవత్సరంలో మదనపల్లి 18 వార్డు మునిసిపల్ కౌన్సిలరుగా రాజకీ యంలో అడుగుపెట్టిన షమీమ్ అస్లాం,ఎప్పుడు,ఎక్కడ వెనక్కి చూడకుండా రాజకీయాల్లో రాణిస్తున్నారు.అంతేకాకుండా ఇటు పార్టీలోను,అటు గత ప్రభుత్వంలోను విభిన్న హొదాల్లో అనేక అదవులను అలకరించడంతో పాటు వాటికీ వన్నెను తీసుకువచ్చారు.ఇందులో భాగంగా నేడు అన్నమయ్య జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారు.స్వర్గీయ వై ఎస్ ఆర్ పాలనలో డిసిసి మెంబర్, పిసిసి మెంబర్,జాయింట్ సెక్రటరీగా సేవలు అందించారు.2013లో వైఎస్ఆర్సిపి మదనపల్లి నియోజకవర్గం సమన్వయకర్తగా విశేషంగా సేవలు అందించారు.అయితే అప్పట్లో ఆమెకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తామన్న హామీపైన మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో మునిసిపల్ ఛైర్పర్సన్ అవకాశం ఇస్తామన్నారు.అనంతరం జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయం సాధించిన,రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం, గెలిచిన ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లు పార్టీ మారడంతో వచ్చిన అవకాశం చేజారింది.ఇటు పార్టీ అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి,అటు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిల ఆశీస్సులతో పార్టీలో క్రియాశీలక పాత్రను పోషించారు.మునిసిపల్ కౌన్సిల్ నందు అన్ని అంశాలలో పరిపూర్ణ అవగాహనతో అనర్గళంగా మాట్లాడుతూ ప్రజల గళాన్ని ఎలుగెత్తి చాటిచెప్పారు. అలాగే పార్టీ సమావేశాల్లోనూ బహిరంగ సమావేశాల్లోనూ తమ వాగ్దాటితో ఎదురులేని నాయకురాలుగా రాణిస్తున్నారు.కాగా గత ప్రభుత్వంలో ఏపీ ఎండిసి చైర్పర్సనుగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం జిల్లా మహిళా అధ్యక్షురాలుగాను కొనసాగుతు న్నారు.ఈ నేపథ్యంలో పార్టీ ఆవిర్భావం నుండి ఆమె అందిస్తున్న సేవలను గుర్తిస్తూ,స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరుగా నియమించారు.అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో అసోసియేట్ కమిటీ మెంబర్,మదనపల్లి షాదీ మహల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్,ఫ్లోర్ లీడర్ గాను, మదనపల్లి మునిసిపల్ వైస్ ఛైర్పర్సన్,ఛైర్పర్సన్ గాను సేవలు అందించి,మదనపల్లిపట్టణం నుండి రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ నాయకురాలిగా గుర్తింపు పోదారు.అంతే కాకుండా రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఎంపీ మిథున్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆదేశాలు మేరకు పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తు మహిళలు రాజకీయాల్లో రాణించ గలరనే ఆదర్శంగా నిలచారు.ఈ సందర్భంగా షమీమ్ అస్లాం మాట్లాడుతూ తన సేవలను పార్టీ గుర్తించి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరుగా అవకాశం ఇవ్వడం పట్ల మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి పార్టీ నాయకత్వానికి,ఎంపీ మిథున్ రెడ్డికి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించడంతోపాటు పూర్వవైభవం తీసుకురావడానికి పునరంకితమవుతామని ఆమె స్పష్టం చేశారు.





# వాడి వేడిగా మండల సర్వ సభ్య సమావేశం

▪ అభివృద్ధికి అధికారులు , ప్రజా ప్రతినిధులు రెండు కళ్ళు ▪ కలిసి పనిచేస్తే పనులు జరుగుతాయి
▪ అధికారులు బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలి ▪ అధికారులపై మండి పడ్డ ఎంపీపీ



**నందలూరు మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సర్వ సభ్య సమావేశం నకు మండల పరిషత్ అధ్యక్షుడు మేడా విజయ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు తమ భాధ్యతసక్రమంగా అమలు చేయాలి అని అన్నారు. ప్రతి అధికారి తమ శాఖ పరంగా విధులు నిర్వర్తించాలి. అన్ని శాఖల అధికారులు విధి నిర్వహణలో చాలా వరకు విఫలం అయ్యారు అని అన్నారు. విద్యా శాఖ అధికారి మండలంలోని పాఠశాలలపై పర్యవేక్షణ చేయాలని, విద్యార్థుల వైఖరి చాలా ఆందోళన కారణంగా ఉందని అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు , అధికారులు కలసిపని చేయాలి ఆయన అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహించే సమయంలో ప్రోటోకాల్ తప్పని సరిగా పాటించాలని సూచించారు. ప్రభుత్వం నుండి వస్తున్న పథకాల ప్రజలకు చేరే విధంగా చూడాల్సిన భాధ్యత మీ పై ఉందని అన్నారు. ఎదో వచ్చాం మన జీతం మాకు వస్తే చాలు అన్న రీతిలో పని చేస్తే కష్టం అని ఆయన తెలిపారు. కొంత అధికారులు వారు ఏ సమయంలో వస్తారో.. ఎపుడు వెళ్తారో తెలియని పరిస్థితి ఉంది అని అన్నారు. అనంతరం కొంత మంది అధికారులు వారి మండలంలో నిర్వర్తిస్తున్న పనులు గురించి తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ అమరేశ్వరి, మండల ఉపాధ్యక్షులు అనుదీప్, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, అన్ని శాఖ మండల అధికారులు , ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.



# మదనపల్లెలో నేడు,రేపు వైద్య,రక్తపరీక్ష శిబిరం

– డాక్టర్లు చంద్రశేఖర్,హేమ ప్రియ ఆధ్వర్యంలో పరీక్షలు – ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అక్లిన్ ప్యాత్ ల్యాబ్స్,శ్రీ రామస్వామి హృదయలయ హాస్పిటల్, డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ వారి సౌజన్యంతో శనివారం ,ఆదివారం రెండు రోజులపాటు మెగా వైద్య రక్త పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మదనపల్లి పట్టణం,స్థానిక బర్మా వీధిలోని సాయిబాబా గుడి కమిటీ ఆధ్వర్యంలో గుప్తా హాస్పిటల్ ఎదురుగా నిర్వహిస్తున్నట్లు సత్య మెడికల్ షాప్ ఎన్.సత్య వరప్రసాద్,నింశిరాజ్ మైకా,సూర్య ప్రతాప్ తెలిపారు.రెండు రోజులపాటు సాయిబాబా గుడి దగ్గర ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు రూ 6,500 విలువ గల వైద్య పరీక్షలను కేవలం రూ.1100కే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బెంగళూరుకు చెందిన నారాయణ హృదయాలయ డాక్టర్లు చంద్రశేఖర్,హేమప్రియ గుండెకు సంబంధించిన పరీక్షలు,మదనపల్లికి చెందిన డాక్టర్ అగర్వాల్ దృష్టి ఐ హాస్పిటల్ డాక్టర్ వం శీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అత్యాధునిక పరి కరాలతో టెస్టింగులు నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ఇన్సూరెన్స్ , ఈహెచ్ఎస్ కలిగిన వారికి ఉచితంగా ఆపరేషన్స్ చేయ బడుతుందని తెలియజేశారు.పని ఒత్తిడి,అధిక వయసు ,బీపీ,షుగర్,విటమిన్ లోపంతో బాధ పడుతున్న వారు ఈ వైద్య శిబిరానికి హాజరు కావాలని తెలిపారు.రక్తపరీక్షలు చేయించుకు నేవారు పరకడుపున రావాలని సూచించారు.ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజ హాన్ బాషా పాల్గొంటారని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 8179446777, 9845982679, 7674939997 సంప్రదించాలని కోరారు.



# అక్కంపల్లి కస్తూరిబా స్కూల్ లే అవుట్లను పరిశీలించిన హౌసింగ్ అధికారులు

ఐహెచ్‌హెచ్‌ల బిల్లులను నెలలో పూర్తి చేయాలి లేకపోతే తదుపరి బిల్లులు మంజూరు కావు – పిడి రమేష్ రెడ్డి



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండిపల్లి మండల పరిధిలోని అక్కంపల్లి, కస్తూర్బా గాంధీ స్కూల్ లే అవుట్లను జిల్లా హౌసింగ్ అధికారి రమేష్ రెడ్డి, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, మండల హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీకృష్ణలు ఇంజనీరింగ్ అసిస్టెంట ల తో, వర్క్ ఇన్స్పెక్టర్ ల తో హౌసింగ్ ప్రోగ్రెస్ పై సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పిడి రమేష్ రెడ్డి ఎంపీడీవో సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ బి ఎల్ ఆర్ ఎల్, ఆర్సి స్టేజీ నందు పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులు, పూర్తయిన ఇళ్లలోకి సంబంధించిన ఐ హెచ్ హెచ్ ఎలా బిల్లులు కూడా ఒకే నెలలో పూర్తిచేయాలని అలా చేయకపోతే తదుపరి బిల్లులు మంజూరు చేయబడువని సూచించారు. అనంతరం లేఅవుట్లను పరిశీలించే క్రమంలో బెనిఫిషియన్లకు ప్రోత్సాహం కల్పించేలా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ జి రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# 63వ సారి రక్తదానం చేసిన సమాజసేవకుడు సయ్యద్ అహ్మద్



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరం నందు ఒక క్యాన్సర్ వ్యాధిగ్రస్తునికి అత్యవసరంగా ప్లేట్లెట్స్ అవసరం కాగా ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సమాజ సేవకుడు సయ్యద్ అహ్మద్ ను సంప్రదించిన వెంటనే తనే స్వయంగా ఎన్టీఆర్ రక్తనిధి కేంద్రానికి వెళ్లి రక్తదానం (ప్లేట్లెట్స్) చేయడం జరిగింది.ఈ సందర్భంగా తను మాట్లాడుతూ యువకులు ఉత్సాహవంతులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అప్పుడే రక్త కొరతను తీర్చవచ్చని తెలియజేయడం జరిగింది.

# చిన్న ఓరుంపాడులో జీఎస్టీ 2.0 అవగాహన ర్యాలీ



**టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి**

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ రైల్వే కోడూరు ఇంచార్జీ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఓబులువారిపల్లి మండలం చిన్న ఓరుం పాడు నందు జీఎస్టీ 2.0 అవగాహన ర్యాలీ విజయవంతం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుల సంక్షేమానికి ముక్కా రూపానంద రెడ్డి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 కార్యక్రమం స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతులలో ఉత్సాహాన్ని నింపిన ముక్కా రూపానంద రెడ్డి జీఎస్టీ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలిసి ర్యాలీలో ముక్కా రూపానంద రెడ్డి పాల్గొని రైతుల సంక్షేమాన్ని కేంద్రంగా తీసుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు జీఎస్టీ 2.0పథకాల ప్రాముఖ్యత, రైతులకు కలిగే లాభాలు వివరించారు. ముఖ్యంగా వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, రసాయనిక వాడకం వంటి వస్తువులపై జీఎస్టీ తగ్గింపు రైతులకు ఎలాంటి ఉపశమనం కలిగిస్తుందో ప్రజలకు అవగాహన నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం మా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం. జీఎస్టీ 2.0 ద్వారా రైతులు, మధ్యతరగతి కుటుంబాలు మరింత లబ్ధి పొందుతారని నమ్ముతున్నాము. ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించటం ద్వారా రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి మేము కృషి చేస్తూనే ఉంటాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలోకూటమినేతలు,గ్రామస్తులు, రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని, రైతుల సమస్యలపై అవగాహన పెంచడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజల ముందుకు తీసుకురావడానికి కృషి చేస్తున్నాం.జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలు తమ హక్కులు, ప్రభుత్వం తీసుకొచ్చిన లాభాలు, మరియు రైతుల సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రజలలో సానుకూల స్పందనను సృష్టించింది.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పైన రైతులకు అవగాహన

- రైతు పరికరాలను వాటి వివరాల స్టాల్ ఏర్పాటు
- వ్యవసాయ శాఖ అధికారి జి సుధాకర్



**చిట్వేలి,మేజర్న్యూస్ :** రైతులకు పూర్తి అవగాహన అవసరమని నక్కలపల్లి గ్రామపంచాయతీ లోని వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని. చిట్వేలి మండలం వ్యవసాయ శాఖ అధికారి జి సుధాకర్, వెల్లడించారు. శుక్రవారం, మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామపంచాయతీలు రైతుకు సంబంధించిన డాక్టర్ ప్రేయర్ డ్రోన్ స్ప్రేర్ డ్రిప్, పరికరాలు ట్రాక్టర్ తో ఉపయోగించే పరికరాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రతి పరికరం పై జీఎస్టీ ఐదు శాతానికి తగ్గించడం జరిగిందని దీని వల్ల రైతుకి ఖర్చులు తగ్గి అధికంగా వృద్ధి చెందుతారని ఆయన తెలియజేయడం జరిగింది. అలాగే సూక్ష్మ పోషకాలు బయో పెస్టిసైడ్ దల జీఎస్టీ ని కూడా ఐదు శాతం తగ్గించడం జరిగిందని తెలిపారు. కొత్త జీఎస్టీ రేట్స్ సెప్టెంబర్ 22 నుండి అమల్లో ఉన్నాయని రైతులకు వారు వినియోగించే పరికరాలపై ఎవరైనా అధిక ధరలకు అమ్మిన 1915 నెంబర్ కు కాల్ చేసి తెలపాలని ఆయన వెల్లడించారు. స్టాల్స్, ట్రాక్టర్, ర్యాలీ రైతులకు సంబంధించిన పరికరాలు స్టాల్స్ గా ఏర్పాటు చేసి



అందరికీ పూర్తి అవగాహన కల్పించారు. రైతులకు ఎంతో ఉపయోగపడే యొక్క కార్యక్రమానికి రైతులు కూడా ఆసక్తిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి లోకేష్, ఉద్యాన సహాయకులు ఓబయ్య, రెవిన్యూ అధికారి భాస్కర్, పంచాయతీ సెక్రెటరీ జయలత, టిడిపి నాయకులు చంద్రమోహన్ నాయుడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పశుసంవర్ధక సిబ్బంది, గ్రామ పంచాయతీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ 2.0 ట్రాక్టర్ ర్యాలీ



**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** రైల్వేకోడూరు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మని ఆధ్వర్యంలో కోడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీధర్ , సాయి వికాస్ రెడ్డి , మార్కెట్ యాడ్ చైర్మన్ పి వరలక్ష్మి పాల్గొనడం జరిగింది. వ్యవసాయ శాఖ తరపున ఎరువులు సూక్ష్మధాతు పోషకాలు స్టాల్ రూపంలో ప్రదర్శించడం జరిగింది ఎమ్మెల్యే డ్రిప్పు పరికరాలు మరియు పశుసంవర్ధక శాఖ వారి స్టాల్స్ ను విజిట్ చేసి జీఎస్టి తగ్గుదల వివరణ అడిగి తెలుసుకున్నారు. డ్రిప్పు పరికరాలపై సరాసరి 20000 రూపాయలు, మిల్క్ ప్రొడక్ట్ మరియు బీమా ఇన్సూరెన్స్ పై 0 జిఎస్టి అయినది. కొన్ని ప్రత్యేకమైన సూక్ష్మధాత పోషకాలపై 12 శాతం జీఎస్టీ నుండి ఐదు శాతం జీఎస్టీ తగ్గించడం జరిగినది. పెద్ద ట్రాక్టర్ల పై 40 వేల నుంచి 50 వేల వరకు ట్రాక్టర్ టైర్లపై 3000 రూపాయలు, మడకలు రోటవేటర్లు పై 5000 నుండి 15000 వరకు జీఎస్టీ తగ్గినది. చివరిగా ఎమ్మెల్యే ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో మైసూరువారిపల్లి సర్పంచ్ సంయుక్త , తాటంశెట్టి నాగేంద్ర సింగల్ విండో ప్రెసిడెంట్ కృష్ణంరాజు ,బీజేపీ జయప్రకాష్ వర్మ ,ఆదర్శ రైతు, బీజేపీ వెంకటరామరాజు , వ్యవసాయ ఉద్యాన మరియు పశుసంవర్ధక శాఖల అధికారులు, రైతులు జీఎస్టీ వివరాలు అడిగి తెలుసుకున్నారు.




# నరసరాంపేట గుంజనకు మహర్దశ

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న ఏరుకు నరసరాంపేట గుంజన ఏరుకు మహర్దశ మొదలవుతుందని , ప్రజల కష్టాలకు శాశ్విత విముక్తి లభిస్తుందని ప్రజల కష్టాలను కడ తేర్చడానికి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయలు కంకణం కట్టుకున్నారని స్థానికులు తెలిపారు. ఈ ఏరుకు 32.70 కోట్ల రూపాయలతో నరసరాంపేట గుంజన ఏరులో ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం జరుగుతోందని ప్రొటెక్షన్ వాల్ శంకుస్థాపనతో ఫలించిన బత్యాల ఎన్నో ఏళ్ల నిరీక్షణ అని అన్నారు. స్థానిక పట్టణం నరసరాంపేటలో గుంజన ఏరు అనుకొని ఉన్న ప్రజలు ఎన్నో ఏళ్లగా ఎదుర్కొంటున్న ప్రొటెక్షన్ వాల్ సమస్యలతో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు కృషితో నేటికీ ఫలించిందని అన్నారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయ దశమి, గాంధీ జయంతి గురువారం సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని కాంట్రాక్టర్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి బత్యాల చంగల్ రాయలు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూప్రొటెక్షన్వాల్ ను నాణ్యత ప్రమాణాలు ప్రకారం ప్రణాళిక బద్ధంగా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్, పాటూరు శ్రీనివాసులురెడ్డి తో పాటు పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి అలంకారంలో భద్రకాళి

**భద్రకాళి ఆలయంలో11 రోజులు బ్రహ్మోత్సవాలు**



**చిట్వేలి మేజర్న్యూస్ :** అత్యంత వైభవంగా దసరా బ్రహ్మోత్సవాలు చిట్వేలి మండలంలోని అమ్మవారి ఆలయాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. విజయ దశమి పురస్కరించుకొని తెల్లవారు జాము నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో 11 రోజులు అత్యంత వైభవంగా భద్రకాళి అలంకారంలో ప్రధాన అర్చకులు మృత్యుంజయ స్వామి, చేతుల మీదుగా కైంకర్యాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి, ఆలయంలో శుక్రవారం, కన్యకా పరమేశ్వరి ఊరేగింపు వసంతాలు వైభవంగా జరిగాయి ఆర్య వైశ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో వారి సేవ జరుపుకున్నారు. భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, ఆలయంలో ప్రధాన అర్చకులు సురేంద్ర శర్మ, పవన్ శర్మలు, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా ఆయా ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ముగిసిన దసరా ఉత్సవాలు



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో సమీపంలో ఉన్న దేవర రాయి నల్ల గంగమ్మ ఆలయంలో గురువారం దసరా ఉత్సవాలు ఘనంగా ముగిశాయి అమ్మ వారు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయం వద్ద ఆలయ ఈవో కొండారెడ్డి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

# ఎంపీ మిథున్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** గురువారం సాయంత్రం విజయ దశమి పండుగను పురస్కరించుకుని రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి కొరముట్ల శ్రీనివాసులు, ఆయన కుమారులు కొరముట్ల పునీత్ రాయ్,కొరముట్ల రాజశేఖర్, కుటుంబ సభ్యులు అంబటి కిషోర్ లు మర్యాద పూర్వకంగా రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని వారి స్వగృహం నందు కలిసి పుష్పగుచ్చం అందజేసారు.అనంతరం రానున్న పంచాయతీ ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించుకున్నారు. స్థానిక ఎన్నికల్లో కొత్త విధానంలో భాగంగా తాజా రాజకీయ ఎత్తుగడల మధ్య జరిగేటట్లు ఉంటున్నాయని కొంతమంది స్థానికంగా సమాచారం కూడా లేకపోలేదని నియోజకవర్గంలో విమర్శకులు వాదనలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో కొరముట్ల శ్రీనివాసులు కుటుంబ సభ్యులు తోపాటువైసీపీనాయకులుకార్యకర్తలుఅభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# చిట్వేలి ఎన్సిసి క్యాడేట్లచే స్వచ్ఛత పక్వాడా ర్యాలీ

■ భారతదేశ ఔన్నత్యాన్ని నేటి విద్యార్థులు చాటి చెప్పాలి ■ ప్రధాన ఉపాధ్యాయులు దుర్గరాజు





**చిట్వేలి మేజర్‌న్యూస్** : 30వ ఆంధ్ర ఎన్సిసి బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ ఎన్ సూర్యనారాయణమూర్తి, ఆదేశాల మేరకు చిట్వేలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్, ఆధ్వర్యంలో గురువారం ,గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత పక్వాడా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి దుర్గరాజు, ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ , ఎన్సిసి క్యాడేట్లచే గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంలో మనందరం నడవాలని తెలియజేశారు. అనంతరంఎన్సిసిఅధికారి పసుపుల రాజశేఖర్, ఆధ్వర్యంలో ఎన్సిసి క్యాడేట్లచే పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి పాఠశాల నుండి ప్లకార్డులు పట్టుకొని స్వచ్ఛత పక్వాడా నినాదాలతో ర్యాలీగా పాత బస్టాండ్ వరకు చేరి శుభ్రతపై ప్రజలకుఅవగాహనకల్పించారు. ఈసందర్భంగా రాజశేఖర్ ,మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు మనఇంటినిపరిసరాలనుశుభ్రంగా ఉంచుకు న్నప్పుడేఆరోగ్యవంతంగాఉండగలమ న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

# గంగాభవాని అమ్మవారిని దర్శించుకున్న రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** విజయదశమి పండుగ పురస్కరించుకుని టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పలు ఆలయాలనుసందర్శించారు. సిద్దవటంమండలం మాధవరం-1 గ్రామపంచాయతీ బంగారు పేటలోని శ్రీ గంగాభవాని అమ్మవారిని ఒంటిమిట్ట అమ్మవారిశాల నందు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ,ఒంటిమిట్ట చెరువు కట్టపై వెలసిన ఆంజనేయ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఆయనకు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తునపాల్గొని స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,రాష్ట్రడైరెక్టర్‌డాక్టర్ నాగూరు వీరభద్రుడు, ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి, మండలక్లస్టర్‌ఇంచార్జ్‌దారపునేని దశరథ్ రామానాయుడు,బొబ్బిలిరాయుడు,కరెంట్ రమణ, స్థానిక యువకులు పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు భక్తులు పాల్గొన్నారు



# నిరంతరం శ్రమించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కే.శ్యామ్యూల్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** నిరంతరం శ్రమించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేద్దామని పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కే.శ్యామ్యూల్ పిలుపునిచ్చారు. 2025 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కే.శామ్యూల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయలను ఉద్దేశించి మాట్లడుతూ మీరు నిరంతరం శ్రమించి ఆయా తరగతులకు సంబంధించిన పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. మీరు ఉద్యోగం పొందడానికి క్రమశిక్షణతో ఎంత కష్టపడి ఫలితం సాధించారో,అదే స్థాయిలో కష్టపడి పని చేసి మీ వృత్తిలో మీరు మంచి పేరుప్రఖ్యాతులు తెచ్చుకోవాలన్నారు. భవిష్యత్తులో మీరు మంచి ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకుని మీరు కూడా తోటి ఉపాధ్యాయులకు శిక్షణఇచ్చే స్థాయికిఎదగాలన్నారు. అలాగేప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులసంఖ్యపెంచడంతోపాటు విద్యాప్రమాణాలనుమెరుగుపరచడానికివిద్యార్థుల తల్లిదండ్రులతో భాగస్వాములై ఆయా పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్య వ్యవస్థలో వస్తున్న మార్పులకుఅనుగుణంగామిమ్మల్ని మీరు మార్చు కుంటూ ప్రతి విద్యా కార్యక్రమాన్ని విద్యార్థులకు చేరవేసేలా ప్రయత్నించాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించిసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో అన్నమయ్యజిల్లావిద్యాశాఖఅధికారి డాక్టర్ కే.సుబ్రహ్మణ్యం,రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి భానుమూర్తి రాజు,అన్నమయ్యజిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు

# టి.కమ్మపల్లిలో జీఎస్టీ తగ్గింపుపై అవగాహన సదస్సు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** టి.కమ్మపల్లి గ్రామంలో "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీవో జయశ్రీ, జీఎస్టీ ఆఫీసర్ నాగేంద్ర బాబు ముఖ్య అతిథులుగా పాల్గొనగా, పుల్లంపేట మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. జి.ఎస్టి ఆఫీసర్ నాగేంద్ర బాబు మాట్లాడుతూ, ట్రాక్టర్ మరియు సంబంధిత పరికరాలపై జీఎస్టీ తగ్గింపు రైతులకు గణనీయమైన ఆదా కలిగిస్తోందని తెలిపారు. ఆధునిక వ్యవసాయానికి అవసరమైన హార్వెస్టర్లు, భూమి సిద్ధం చేసే యంత్రాలు, నీటిపారుదల పరికరాలు ఇప్పుడు మరింత సరసమైన ధరలకు లభ్యమవుతున్నాయని అన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలపై కేవలం 5% జీఎస్టీ విధించడం వల్ల నీటిని సమర్థవంతంగా వినియోగించే రైతులకు ఇది గొప్ప ఉపశమనమని పేర్కొన్నారు. ఉదాహరణగా రూ.6 లక్షల ట్రాక్టర్ కొనుగోలు చేస్తే సుమారు రూ.42 వేల వరకు ఆదా అవుతుందని వివరించారు. ఎం.పీ.డీవో జయశ్రీ మాట్లాడుతూ, గౌరవ ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. జీఎస్టీ తగ్గింపుతో పాటు రైతులకు సబ్సిడీ పరికరాలను కూడా అందజేస్తున్నందున ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, వి.హెచ్.ఓ లత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మస్తాన్,లోకేష్ రైతులు కావుటూరి నాగేశ్వరరావు, ఆంజనేయులు, వెంకటాద్రి నాయుడు, ముమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు,కమతం నరేష్,ముత్యాల నారాయణ ,కుప్పాల మల్లికార్జున,గడపర్తి శ్రీనివాసులు, నేలపాటి వెంకటేశ్వర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



# దుర్గామాత చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

– నిస్సార్ అహ్మద్,జన్నే శేషా చలపతి నాయుడు ఆకాంక్ష



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : దుర్గామాత చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,స్టేట్ బీసీ కమిషన్ మెంబర్ జన్నే శేషా చలపతి నాయుడులు పేర్కొన్నారు. గురువారం రాత్రి వైసిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మహేష్ బాబు ఆధ్వర్యంలో కొత్తపల్లి నందు ఘనంగా నిర్వహించిన దసరా వేడుకలకు వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా వారికి మహేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక వైసిపి నాయకులు శాలువా,పూల మాలలతో ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగా అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికే దసరా అన్నారు. హిందూ పర్వదినాలలో విజయదశమి ముఖ్యమైందన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో దసరా వేడుకలు ఎంతో వైభవంగా జరుపుకోవడం మన సంస్కృతికి అద్దం పడుతోందన్నారు. హిందూ,ముస్లింలు పర్వదినాలను కలిసికట్టుగా జరుపుకోవడం ద్వారా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఆ దుర్గాదేవి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురవాలని,పంటలు బాగా పండాలని తద్వారా ప్రతి ఇంటా సంతోషాలు ఉప్పొంగాలని,పల్లె సీమల సస్యశ్యా మలంగా మారాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు వారి చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,సుగుణ ఆంజనేయులు,వైసిపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై బైక్‌లు ఢీ : ఇరువురుకి గాయాలు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు మండలంలోని రాఘవ రాజుపురం దగ్గర తిరుపతి జాతీయ ప్రధాన రహదారిపై బుధవారం జరిగినరోడు ప్రమాదంలో రామయ్య,సుజాత దంపతులు తీవ్రంగా గాయ పడ్డా రు. వారు రాజంపేట వైపు బైకుపై వెళ్తుండగా రాఘవరాజుపురం వద్ద ఎదు రుగావచ్చినమరో బైక్‌వీరిని ట్టింది. గాయపడినదంపతులను 108 అంబులెన్స్‌లో రైల్వేకోడూరుప్రభుత్వఆసుపత్రికి తరలించారు. ప్రాణ నష్టం లేకుండాగాయాలతోబయటపడ్డారనిస్థానికులువారిబంధువులు ఊపిరి పీల్చుకున్నారు. నిదానమేప్రధానంఅన్నసూత్రాన్నిపాటించాలని స్థానికులు తెలిపారు.

# అమ్మచెరువుమిట్ట మస్జిద్-ఎ-హీరాలో ప్రత్యేక ప్రార్థనలు

హాజరైన వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : పట్టణంలోని అమ్మచెరువుమిట్ట మస్జిద్-ఎ-హీరాలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక వైసిపి నాయకులు,మతపెద్దల ఆహ్వానం మేరకు వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముందుగా వైసిపి నాయకులు, స్థానికులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం మసీదు నిర్మాణం పనులు పరిశీలించి,మత పెద్దలతో చర్చించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి వైసీపీ కృషి చేస్తుందన్నారు. ఆ అల్లా ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మదుతో పాటు ముతవల్లి ఖాదర్ బాషా,ఇషాక్,నూరుల్లా, రహమతుల్లా,మహబూబ్ బాషా,యూనస్,నవాజ్, అబిద్,సాదిక్,ఫక్రుద్దీన్, జహీర్,అబ్దుల్లా, జబీవుల్లా, షర్ఫుద్దీన్,కె.సవాజుద్దీన్,ఇంతియాజ్,మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బాకరాపేట నడివీది గంగమ్మకు ప్రత్యేక పూజలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడప-చెన్నై జాతీయ రహదారి బాకరాపేట బస్టాండులోని నడివీది గంగమ్మ ఆలయంలో విజయదశమి పండుగ పురస్కరించుకుని ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.విజయదశమి నాడు అమ్మవారిని, ఆలయాన్ని పూలమాలలతో సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మహిళలు పిల్లలు పెద్దలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న రామిరెడ్డి ధ్వజారెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు టౌన్ న్యూ కృష్ణ నగర్ నివాసి అయిన పేరూరి శివకి ప్రమాదవశాత్తు అతని రెండు కాళ్లు చచ్చుబడి పోయినవి ఈ విషయం స్థానిక వైసిపి బీసీ నాయకుడు కే ప్రసాద్. ఎం ఎఫ్ సి నుండి కోడూరు మండల వైస్ ఎంపీపీ కోడూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజ రెడ్డి కి విషయం తెలియజేయగా ఆయన వచ్చి శివాను చూసి పరామర్శించి నీ ఫిజియోథెరపీకి అయ్యే ఖర్చు నేను ఇస్తాను అని మాట ఇచ్చి సుమారు సంవత్సరమునకు ఒక లక్ష యాభై వేల రూపాయలు ఖర్చును మొదటి విడతగా 15 వేల రూపాయలు నగదును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోడూరు పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, వైసిపి పార్టీప్రసాద్ఎంఎఫ్‌సి.న్యూ కృష్ణ నగర్ వైసిపి నాయకుడు కొప్పల శంకరయ్య చేతులుమీదుగావిజయదశమి నాడు పేరూరు శివకి నగదును అందజేశారు.

## నార్జల నరేంద్ర భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు బలిజ వీధి వాస్తవ్యులు నార్జల తేజ తండ్రి డాక్టర్ నార్జల నరేంద్ర అకాల మరణం చెందారని తెలుసుకొని భౌతికకాయానికిపూలమాలవేసినివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలోఎన్డీఏ కుటమి నాయుకులు పాల్గొన్నారు.



# వివాహాలలో నాయకుల సందడి

**వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్క సాయి వికాస్ రెడ్డి - వివాహ వేదికపై కాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, జనసేన నాయకులుఅతికారి కృష్ణ**





**చిట్వేలి,మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండలంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో నాయకుల సందడితో కళకళలాడింది వారితో పాటు కార్యకర్తలు కూడా ఉత్సాహంతో నాయకుల వెంట నడిచారు. కళ్యాణం కమనీయం అంటూ నాయకులు ఆయా కళ్యాణ మండపాలలో వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం, జరిగిన పలు వివా హ మండపాలలో చెర్లోపల్లి గ్రామంలో కళ్యాణంలో వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కసాయి వికాస్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రాజు కుంట సర్పంచ్ గుత్తి నరసింహ, ఎంపీటీసీ నాగార్జున,పాల్గొన్నారు. అలాగే వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరిగిన పగడాల వారి వివాహంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పగడాల వారి కళ్యాణంలో కాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, జనసేన పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త అతికారి కృష్ణ, అందరూ కలిసి కళ్యాణ మండప వేదికపై కనుల విందు కళ్యాణంలో పాల్గొన్నారు. వారితోపాటు కూటమి నాయకులు జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వోట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమం ప్రారంభం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన వోట్ చోర్ గద్ది చోడ్ కార్యక్రమాన్ని శుక్రవారం నాడు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణ అధ్యక్షుడుషేక్‌బాబాసర్దార్ గడపగడపకు సంతకాల సేకరణ కార్యక్రమమును రాయుడు కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికంగా పెద్ద ఎత్తున ఆదరణ లభించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం వివిధ రకాలుగా ప్రజల ప్రాథమిక హక్కు అయినా ఓటును దొంగలించి దొడ్డదారిన అధికారంలోకి వచ్చిందన్నారు. పెద్ద ఎత్తున ఓటర్ల జాబితాను తమకు అనుకూలంగా మార్పు చేసుకుని ఓట్ల దొంగతనానికి పాల్పడుతుందని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ భాష, డిసిసి అధికార ప్రతినిధి మన్సూర్ అలీ, ఉపాధ్యక్షుడు దర్బార్ భాష, ఉపాధ్యక్షుడు చెన్నకృష్ణ, మహిళా అధ్యక్షురాలు స్వజన రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు నాగార్జున, సుండుపల్లి అధ్యక్షుడు సల్మాన్, చిన్నమండెం మండల అధ్యక్షుడు షబ్బీర్, షేక్ మహబూబ్ అలీ, షేక్ రెహనా, రెడ్డమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



# మదనపల్లె జిల్లా ఏర్పాటుపై నాయకులకి కనువిప్పు కలిగించూ మహాత్మా

**కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి జాతిపిత విగ్రహానికి వినతి - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె జిల్లా ఏర్పాటు చేయడంలో పాలకపక్షం ఇచ్చిన హామీని విస్మరించడం దారుణమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ అరోపించారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక తహసీల్దారు కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మదనపల్లె జిల్లా ఏర్పాటుపైన పాలకులకు కనువిప్పు కలిగించాలని, జాతిపిత విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లె జిల్లా సాధన కోసం గత ప్రభుత్వంలో రెండు



సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేశామని గుర్తుచేశారు.మదనపల్లె జిల్లా ఏర్పాటుపై ఎన్నికల ముందు కూటమి పార్టీల అధినేతలు మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని గుర్తుచేశారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలమైనా జిల్లా ఏర్పాటుపైన ఎలాంటి అడుగు పడలేదన్నారు.మదనపల్లె జిల్లా వస్తుందా,రాదా అనే చర్చపై ప్రజల్లో బిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనా కుమారి,మైనార్టీ విభాగం రాష్ట్రఉపాధ్యక్షులుడాక్టర్ఎస్.కే బాషా,రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మామ షరీఫ్,మదనపల్లె టౌన్ మైనార్టీఅధ్యక్షులు మహబూబ్ పీర్,జిల్లా ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షుడు రవీంద్ర,మదనపల్లి మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లి టౌన్ మాజీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్అలీ,ఎస్.కే.భాష,భానుప్రకాష్ రెడ్డి, బయ్యారెడ్డి వెంకటరమణ,ఆనంద్ పాల్గొన్నారు.

# పంచాయతీ సమస్యల పరిష్కారమే గ్రామసభల ముఖ్య ఉద్దేశ్యం

**- కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి స్పష్టం**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కారమే గ్రామసభల ముఖ్య ఉద్దేశ్యమని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు.గురువారం స్థానిక సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి మంజుల అధ్యక్షతన గ్రామసభ జరిగింది.ఈ సభకు ముఖ్యఅతిథిగా సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో మౌలికసదుపాయాల కల్పన,పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. అదేవిధంగా అర్హులందరికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ పారదర్శకంగా అందజేస్తున్నామ న్నారు. పంచాయతీ ప్రజల శ్రేయస్సు కొరకు నిరంతరం పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేస్తున్నారు.అనంతరం పంచాయతీ కార్యదర్శి మంజుల మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఏడాదిలో నాలుగుసార్లు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కురవంక పంచాయతీని సర్పంచ్ పసుపులేటి చలపతితో కలిసి అన్నివిధాల అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పంచా యతీలో పరిశుభ్రతకు ప్రాధాన్య తనిస్తున్నామ న్నారు.



పంచాయతీ పారిశుధ్య కార్మికులకు పెండింగులో ఉన్న మూడు నెలలు వేతనాలను వారికి అందే విధంగాచర్యలుతీసుకుంటున్నామ న్నారు.పాలనను నేరుగా ప్రజల దగ్గరికి తీసుకెళ్లి జాతిపిత గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయడమే తమ సంకల్పమన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీఉపసర్పంచ్నాగరాజు,వార్డు సభ్యులు,పంచాయతీ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డిపై చంద్రబాబు ఎందుకు కక్ష కట్టారు?



**పీలేరు మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు కక్ష కట్టారు అన్న విషయం ఎవరికి అంతుచిక్కడం లేదు. 2009లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రేణిగుంట విమానాశ్రయంలో మేనేజర్‌నుదుర్భాషలాడినట్లు కేసు నమోదు చేసి జైలుకు పంపారు. మిథున్ రెడ్డి కు అనుకూలంగా కోర్టులో తీర్పు వచ్చినది. ఇది ఇలా ఉండగా ఆరు నెలలకు మునుపు రాష్ట్రానికి సంబంధించి మద్యం కుంభకోణంలో కేసు పెట్టి జైలుకు పంపారు. బెయిల్ పై విడుదల య్యారు. మిథున్ రెడ్డి వరుసగా రాజంపేట నుండి మూడు సార్లు గెలుపొందారు. 2014లో జరిగిన ఎన్నికలలో దగ్గుపాటి పురందేశ్వరి పై పోటీ చేసి గెలిచారు. 2019లో జరిగిన ఎన్నికలలో డీకే సత్యప్రభ పై గెలిచారు. 2024లో జరిగిన ఎన్నికలలో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పై పోటీ చేసి గెలుపొందారు. ఓటమి పొందిన ముగ్గురు అభ్యర్థులు హేమాహేమీలే మిథున్ రెడ్డి మాత్రం సామాన్య యువకుడు 2024లో జరిగిన ఎన్నికలలో రాష్ట్రంలో 28 ఎంపీ సీట్లు గాను నలుగురు వైసీపీ అభ్య ర్థులు గెలవగా అందులో మిథున్ రెడ్డి ఒకరు 175 అసెంబ్లీ స్థానాలకుగాను 11 మంది వైసీపీ అభ్యర్థులు గెలిచారు. అందులో పుంగనూరునుండి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, తంబళ్ల పల్లి నుండి పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి గెలిచారు. సునామీ తట్టుకొని పెద్దిరెడ్డి కుటుంబంలో ముగ్గురు గెలిచారు.నాలుగు సంవత్సరాల మునుపు సుమారు 7000 కోట్ల రూపాయలతో మదనపల్లి నుండి తిరుపతి వరకు నాలుగు రోడ్ల బైపాస్ రోడ్డున మిథున్ రెడ్డి ద్వారా మంజూరు చేయించారు. ప్రస్తుతం పనులు పూర్తయ్యాయి. రాకపోకలు మదనపల్లి నుండి భాకరాపేట వరకు జరుగుచున్నాయి. భాకరాపేట నుండి తిరుపతి వరకు అటవీ శాఖ నుండి అనుమతులు రావాల్సి ఉంది. రాయచోటి మదనపల్లిలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలను మంజూరు చేయించారు. రాజంపేట ఎంపీ సెగ్మెంట్లో ఉన్న రాజంపేట రైల్వే కోడూరు రాయచోటి పీలేరు మదనపల్లి తంబళ్లపల్లి పుంగనూరు నియోజక వర్గాలలో ఆర్ఓ ప్లాంట్లు రహదారి నిర్మాణాలు గ్రామాలలో విద్యుత్ దీపాలనుఎంపీనిధులతో వేయించారు.కుప్పంశాసనసభ్యుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు శాసనసభ్యులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కు తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థి దశ నుండి ఇద్దరి మధ్య విరోధం ఉంది. ఈ విరోధం అప్పటినుండి ఇప్పటివరకు కొనసాగుతూనే ఉంది. చంద్రబాబుచంద్రగిరినుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒకసారి గెలిచారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత వరుసగా కుప్పం నుండి 6 సార్లు గెలిచారు. మొత్తం ఏడుసార్లు ఆయన శాసనసభ్యుడిగా గెలిచారు. రామచంద్రారెడ్డి మూడుసార్లు పీలేరు నుండి మూడుసార్లు పుంగనూరు నుండి శాసనసభ్యుడిగా గెలిచారు. చంద్రబాబుకు ధన బలం ప్రజాబలం ఎంత ఉందో రామచంద్రారెడ్డికి కూడా అంతే బలము ఉంది. ఐదు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో వైయస్ రాజశేఖర్ రెడ్డి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డిముఖ్యమంత్రిగా ఉన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో వైఎస్ ఆర్సిపి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిఉన్నారు. 10సంవత్సరాల పాలనలో మిథున్‌రెడ్డి రామ చంద్రారెడ్డిలు ఎవరిపైనా గాని తప్పుడు కేసులు పెట్టలేదని వారు పాల వ్యాపారం కాంట్రాక్ట్ పనులు చేసుకుని ప్రజల ఆదరణ పొందుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి తెలుసుకోవాల్సి ఉంది.

# మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో జాతిపిత జయంతి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) నందు గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్ మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరవైఒక్కటవ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో ముందు వరసలో నిలిచే మహానుభావుడు మన గాంధీజీ అని,ఈ ప్రపంచానికి సత్యం,అహింస అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసిన మహాత్ముడాయన్నారు.ఆ అస్త్రాలను వాడటానికి కూడా ఎంతో ధైర్యం కావాలని నిరూపించిన వ్యక్తి ఆయనేనన్నారు.చేత కర్రబట్టి రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి,వారిని తరిమి కొట్టినా,నూలు వడికినా, మురికివాడలు శుభ్రం చేసినా అదే ఒడుపూ,అంతే శ్రద్ధ.రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గాంధీజీ గడగడలాడించారని కొనియాడారు.గాంధీ జయంతినేపథ్యంలో మన జాతిపిత ఆచరించిన సిద్ధాంతాల గురించి మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్-ఎస్ కోఆర్డినేటర్ పి.రాజేష్,ఎన్ఎస్ఎస్ వాలెంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ వైద్యుల నిరసన

- కందుకూరు ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ ఎ.శంకర్ వెల్లడి




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** దీర్ఘకాలిక సమస్యలు గత సంవత్సరం ఉన్నతాధికారులు ఇచ్చిన హామీలలో ఒక్కటీ కూడా నేటివరకు అమలు చెయ్యక పోగా దానికి విరుద్ధంగా చర్యలు తీసుకోబడ్డాయని ఇందుకు వ్యతిరేకంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో వైద్యాధికారులు నిరసన తెలిపారు. నల్ల రిబ్బన్లు ధరించి ప్ల కార్డులు,బ్యానర్లతో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా పెద్దతిప్పసముద్రం మండలం,కందు కూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఏ.శంకర్ మాట్లాడుతూ గత 20-25 సంవత్సరాల నుంచి పదోన్నతులు లేక ఒకే హోదాలో సేవలందిస్తున్న వైద్యాధికారులకు న్యాయం చేయాలి,ఇన్-సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరిం చడం (జి.ఓ 99 రద్దు చేయాలి),నోషనల్ ఇంక్రి మెంట్ల మంజూరు,గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తున్న వైద్యులకు 50% మూలవేతనంను గిరిజన భత్యంగా మంజూరు చేయడం,చంద్రన్న సంచార చికిత్స కార్యక్రమానికి రూ.5 వేలు భత్యం మంజూరు చేయడం,స్థానికత్వం అండ్ పట్టణ వైద్యాధికారుల సర్వీస్ అర్హత సమస్యలను పరిష్కరించడంఇతరఅన్నిదీర్ఘకాలికసమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని స్పష్టంగా చెప్పదలచుకున్నామన్నారు.గి రిజన గ్రామీణ ప్రాంతాల్లోని పీహెచ్సీలలో ఎంతో కష్టపడి సేవలందిస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగులమని,ఇతర విభాగాల్లో ఉన్న వారిలాగే మాకు కూడా అన్ని ప్రయో జనాలు, గుర్తింపు రావాలని మేము అర్హులమని గట్టిగా నమ్ముతున్నా మన్నారు.ఏపీపీహెచ్ సీడీఏ ప్రభుత్వాన్ని వేడుకుంటోందన్నారు.ఈ సమస్యలను తక్షణంపరిష్కరించాలి.లేనిపక్షంలో మా ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేయక తప్పదని తెలియచేయటమైనది.విజయవాడకు అన్నీ 26 జిల్లాల నుంచి చేరుకుంటారని,మా డిమాండ్ల పరిష్కారానికి నేటి శనివారం నుండి వైద్యులు రిలే నిరాహార దీక్షలలో పాల్గొంటారని ఆయన స్పష్టం చేశారు.

# అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను కలసిన ప్రతాప్ నాయుడు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు ను శుక్రవారం ఉదయం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సత్కరించి పూల బొకే అందించారు ప్రతాప్ నాయుడుమాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ప్రొద్దుటూరుకు వచ్చిన ఎంపీని కలవడం జరిగిందని తెలిపారు

# నేడు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం


విద్యుత్ శాఖ ఏఈ ముజిమిల్

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖ ఏఈ ముజిమిల్ మాట్లా డుతూ 33/11కెవి సబ్ స్టేషన్లలో మరమ్మత్తులు చేస్తున్న కారణంగా బి.కొత్తకోట టౌన్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో నేడు అనగా (శనివారం) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయంఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ మండలంలో రైతులు,ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమన్నారు.సబ్‌స్టేషన్లలో మరమ్మతుల రీత్యా మూడు గంటలపాటు విద్యుత్ సరఫరానిలిపివేస్తున్నామన్నారు.ప్రజలుఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలని,1 గంటల తర్వాత యథావిధిగా విద్యుత్ సరఫరా కొనసాగుతుందన్నారు.

# శ్రీ చౌడేశ్వరి ఆలయంలో వైభవంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

చివరి రోజు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు - చదువులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టువారి పల్లి నందు వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దసరా ఉత్సవాలు మరియు అమ్మవారి 29వ వార్షికోత్సవ వేడుకలు అట్ట హాసంగా ముగిశాయి.ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య, ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్ల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించబడ్డాయి.చివరి రోజు చౌడేశ్వరి దేవి రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింద న్నారు.ప్రతిరోజు అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా దాతల సహకారంతో ప్రతిరోజు భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశామన్నారు.చివరి రోజైన గురువారం రాత్రి ముగింపు ఉత్సవాలలో భాగంగా 10 తరగతి నుండి డిగ్రీ వరకు చదువులలో అద్భుత ప్రతిభ కనబరిచిన 25 మంది తొగటవీర క్షత్రియ విద్యా ర్థినీ,విద్యార్థులకు రూ.2500 చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశామన్నారు.వీరు భవిష్యత్తులో బాగా చదివి ఉన్నతశిఖరాలనుఅధిరోహించి,తొగటవీర క్షత్రియులు కీర్తిప్రతిష్టలు పెంచాలని ఆకాంక్షిం చారు. భక్తులు,తొగట క్షత్రియుల సహకారంతో ఉత్సవాలను దిగ్విజయం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.భవిష్యత్తులో ఈ ఉత్సవాలను మరింత బ్రహ్మాండంగా నిర్వహిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మోడెం వెంకటరమణ, గౌరవ ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప,రామిశెట్టి నీలకంఠ,బండి నాగరాజు,జిలక్ష్మీ నారాయణ,శ్రీరామ్ చినబాబు, కొంముట్ల నాగరాజు,ఉప్పు రామచంద్ర, ఆర్.కె. మోహన్,పాలకవర్గం వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,కౌన్సిలర్ మందపల్లి వెంకటరమణ,ఎస్.వి రమణ,ఆర్.శివయ్య మరియు రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),శీలం రమేష్,పురుం సహదేవ,పెద్దఎత్తున ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్‌కు అంతరాయం

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** నేడు శనివారం 33/11 కె.వి తాళ్లపాక సబ్‌స్టేషన్ నందు మునక్కాయల పల్లి ఫీడర్ లైన్ మరమ్మత్తులు కారణంగా మునక్కాయల పల్లి, కొండారెడ్డి కాలనీ మన్నూరు బెస్తకాలనీ, వీటి పరిసర ప్రాంతాలు ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదనీ, కనుక పై అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించగలరని కోరుతున్నామనీ ఏఈ వి. శ్రీనివాసరావు తెలిపారు.

# చిట్వేలి కోడూరు డబల్ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో నేతలు

## టెంకాయ కొట్టి తారు రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూర్ టిడిపి ఇంచార్జ్ ముక్కరూపానంద రెడ్డి



**చిట్వేలి మేజర్ న్యూస్** : ఎప్పటినుండో మరుగున పడ్డ చిట్వేలి రైల్వే కోడూర్ ప్రధాన రహదారి పనులు ఎట్టకేలకు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సిమెంటు పనులు ప్రారంభం కాగా శుక్రవారం, డబల్ రోడ్డు తారు రోడ్డు పనులు లాంచనంగా నేతలు ప్రారంభించారు. నాణ్యత పరమైన వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టిన నేతల్లో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూడా చైర్మన్ రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి, యువనేత ముక్క సాయి వికాస్ రెడ్డి, ప్రత్యేక చొరవ చూపారు. ఈ కోవలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి వేచి చూసిన చిట్వేలి, రైల్వే కోడూరు, కళ నెరవేరింది అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చామని నేతలు పేర్కొన్నారు. పనుల నాణ్యతను రాజీపడబోమన్నారు. రైతులకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందన్నారు. ప్రయాణికులు ప్రశాంతంగా వాహనాలలో ప్రయాణించవచ్చని వారు తెలియజేశారు. డబల్ రోడ్డు పనులు పూర్తయిన తర్వాత రైల్వే కోడూర్ మరియు చిట్వేలి మధ్య రోడ్డు వసతి గతంలో సరిలేఖ అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలు తీరబోతున్నాయన్నారు. రవాణా వసతి మెరుగుపడుతుందని భద్రతా ప్రమాణాలు కూడా పెరుగుతాయన్నారు. నాణ్యమైన ప్రమాణాలతో పూర్తి చేయడం మా బాధ్యత అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రోడ్డు అభివృద్ధిపనులను ముందుకు తీసుకెళుతున్నామని తెలియజేశారు. అనంతరం టిడిపి నాయకులు స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ పాటూరి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకులు రాజు కుంట సర్పంచ్ గుత్తి నరసింహ, నియోజకవర్గంలోని నేతలతో కలిసి ఆర్ అండ్ బి అధికారుల తో సమావేశమై రోడ్డు పనులను దగ్గరుండి పరిశీలించారు. రైల్వే కోడూరు నియోజకవర్గ నాయకులందరూ ఒక చోటికి చేరి రోడ్డు పనులను పరిశీలించడం చూసిన ప్రజలు కూటమి ప్రభు త్వానికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాసు నరసింహ, మాజీ ఎంపీటీసీ శివకుమార్ రాజు, జనసేన యువ నాయకులు మద్దూరి మన్మధ, పెద్దం గారి సాయి, పవన్ రాజు, మాదినేని రాజా, ఆర్ అండ్ బి అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నమయ్య జిల్లా కలెక్టర్,ఎస్పీలని కలిసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కనుగిలి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్లను శుక్రవారం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మర్యాదపూర్వకంగా కలిశారు.వారం రోజుల క్రితం గతంలో పని చేస్తున్న ఇద్దరు అధికారులు బదిలీ కావడంతో వారి స్థానంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇరువురు అధికారులను మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో జిల్లా కలెక్టర్,ఎస్పీ కార్యాలయానికి వెళ్లి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇద్దరు అధికారులను నియోజకవర్గ అభివృద్ధి కోసం సంప్రదిం చినట్లు తెలిపారు.ఇద్దరు అధికారులు రానున్న రోజుల్లో మంచి పాలన అందిస్తారని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి గ్రామోత్సవం



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** దసరా నవరాత్రి వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య నగర్లో వెలసి ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయంలో గత పది రోజులుగా అమ్మవారికి వివిధ రకాల అలంకారాలు చేసి గురువారం రాత్రి అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హంస ప్రభా వాహనంలో మండల వ్యాప్తంగా పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు అమ్మవారి శిలా విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పీలేరు రోడ్డుతో పాటు రాయచోటి రోడ్డు పించా రోడ్లలో మేళ తాళాలు భాజా భజంత్రీ మధ్య బాణసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహించారు వాసవి మాత కి జై అంటూ నినాదాలు చేస్తూ అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులతో పాటు మండల ప్రజలు పాల్గొన్నారు

# వీరభద్రయ్య వర్ధంతి సందర్భంగా చీరల పంపిణీ

- వీరభద్రయ్య విగ్రహానికి నివాళులు అర్పించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి
- వీరభద్రయ్య సేవలు గుర్తు చేసుకున్న పలువురు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్**: రాయచోటి మొట్టమొదటి మున్సిపల్ చైర్మన్ దివంగత వీరభద్రయ్య 5వ వర్ధంతి సందర్భంగా రాయచోటి నియోజక వర్గం మాధవరం గ్రామంలో శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర రవాణా, యువ జన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి వీరభద్రయ్య వర్ధంతి సందర్భంగా పేదలకు సుమారు 200 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత వీరభద్రయ్య వడ్డెరుల అభివృద్ధికి చాలా కృషి చేశారన్నారు. రాయచోటి మున్సిపల్ మొట్టమెదటి చైర్మన్ గా వీరభద్రయ్య పనిచేశారన్నారు. ఆయన హయాంలో రాయచోటి పట్టణం చాలా అభివృద్ధి చెందిందన్నారు. తెలుగు దేశంపార్టీ వృత్తి పరంగా వడ్డెర్లకు ఉన్న హక్కులకు ప్రాదాన్యత ఇస్తా మన్నారు. అన్ని రంగాల్లో వడ్డెరులకు సింహాభాగాన్ని కల్పిస్తామ న్నారు. అనంతరం దివంగత వీరభద్రయ్య విగ్ర హానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ మా తండ్రి దివంగత వీరభద్రయ్య 5వ వర్ధంతి కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రావడం చాలా సంతోషంగాఉందన్నారు.దివంగత వీరభద్రయ్యను రాయచోటి మొట్టమెదటి మున్సిపల్ చైర్మన్‌గా చేసిన ఘనత మండిపల్లి కుటుంబానికి దక్కుతుందన్నారు. మండిపల్లి కుటుంబానికి మా కుటుంబ సభ్యులు జీవితాంతం రుణపడి ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. మా తండ్రి దివంగత వీరభద్రయ్య ఎంతో మందిని విద్యా వంతులుగా తీర్చిదిద్దారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అంతే కాకుండా వడ్డెరుల అభివృద్ధికి దివంగత వీరభద్రయ్య కృషి చేశారన్నారు. భవిష్యత్తులోవడ్డెరలకుఅన్ని రంగాలలో ప్రాతినిధ్యం ఇచ్చినప్పుడే వడ్డెర జాతి అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా





వర్ధంతి కార్యక్ర మానికి విచ్చేసిన వారికి డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో కడప వార్త రమణయ్య, న్యాయవాదులు ఈశ్వర్,నాగముని, నాగార్జున, మార్కెట్ యార్డు కమిటి మెంబరు మారుతి, పెమ్మాడపల్లె సర్పంచ్ వాసు, లక్కిరెడ్డిపల్లె టిడిపి ఇన్చార్జి మదన్మోహన్, చేనేతకార్మికుల సంఘం నేత వీరభాస్కర్, వడ్డెరుల రాష్ట్ర సెక్రటరీ నారాయణ, బిజెపి నేత శివ ప్రసాద్,గాలివీడు టిడిపి నేతరామమోహన్ నాయు డు, డాక్టర్ వెంకట శివ, డాక్టర్అనిల్‌కుమార్,రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ బండారు కిరణ్ కుమార్, డాక్టర్ రమేష్ రాజు, డాక్టర్ రామరాజు, రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, రాయచోటి మార్కెట్ యార్డు చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, కడప చైతన్య స్కూల్ ఎజిఎం రమణయ్య, రాయచోటి చైతన్య స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ జీవానందం, ప్రజలు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుపై ట్రాక్టర్లతో ర్యాలీ కార్యక్రమం



**సుండుపల్లె మేజర్‌న్యూస్** : సుండుపల్లి మండలంలో ఈరోజు జీఎస్టీ తగ్గింపుపై ట్రాక్టర్లతో ర్యాలీ కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రైతులకు జీఎస్టీ 2.0 తగ్గింపుపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ట్రాక్టర్లు, టైర్లు మరియు వాటి విడిభాగాలపై జిఎస్టి తగ్గించడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలు ఖర్చు గనియంగా తగ్గుతుందని తెలియపరచడం జరిగింది. అదేవిధంగా డ్రిప్పు మరియు స్ప్రింగ్‌పై 5% శాతం జీఎస్టీనీ సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. అలాగే ఆరు లక్షల విలువ చేసే ట్రాక్టర్ మీద ఇప్పుడు 42 వేల రూపాయలు ఆదా అవుతుందని తెలియపరిచాము. అలాగే ట్రాక్టర్ల పై గతంలో12% జీఎస్టీని , ఇప్పుడు5% వరకు జీఎస్టీ అంటే7% వరకు పొదుపు అదేవిధంగా ట్రాక్టర్ల విడిభాగా లైన టైర్లు, హైడ్రాలిక్ పంపులు మీద 13% వరకు పొదుపు ఉందని చెప్పడం జరిగింది. డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింకర్లు, వ్యవసాయయంత్రాలు,డ్రోన్లు,ఆక్వాకల్చర్‌పరికరాలు,12 రకాల బయో పిస్టిసైడ్స్, పాల క్యాన్లు మొదలగు వాటి మీద జిఎస్టి తగ్గడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహబూబ్ చాంద్, మండల అభివృద్ధి అధికారి , మండలవ్యవసాయఅధికారి,మండలకూటమి నాయకులు, శివరాం నాయుడు, ప్రసాద్ రాజు , రామ శ్రీనివాస్ , దామోదర్ నాయుడు , రైతులు, ఆర్ఎస్కే సిబ్బంది , ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

# నో సర్వీస్... ఓన్లీ పరేషాన్

## – పనిచేయని ఎస్బిఐ ఏటీఎం – ఇబ్బందుల్లో ఖాతాదారులు




**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలిలో సేవల ందిస్తున్న ఎస్బిఐ స్టేట్ బ్యాంక్ ఇక్కడి ప్రజలకు గల్ఫ్ దేశాల నుండి ఎక్కువ శాతం నగదు ఈ బ్యాంకుకు చేరుతుంది. కానీ సేవలు మాత్రం శూన్యంగా మారింది ఈ బ్యాంకు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారన్న ఖాతాదారులు ఆవేదన చెందుతున్నారు. ఏటీఎం దగ్గరకు వెళ్లి చూస్తే ఎప్పుడు అవుట్ ఆఫ్ సర్వీస్ బోర్డు చూపిస్తుందని అత్యవసరంగా నగదు కోసం వచ్చే కస్టమర్లు నిరాశగా ఖాళీ చేతులతో తిరిగి వెళ్లాల్సి వస్తుందన్న ఆవేదనను ఖాతాదారులు వెళ్లబుచ్చుతున్నారు. రాను రాను చిట్వేలి మండలంలో స్టేట్ బ్యాంకు పై వారి సేవలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసే పరిస్థితి నెలకొంది. కనీస బ్యాంకింగ్ సేవలను అందించడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా సిబ్బందిని కస్టమర్ల పట్ల నిర్లక్ష్యం చూపకుండా సేవలందించడంలో బ్యాంక్ మేనేజర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఖాతాదారులుడిమాండ్‌చేసేపరిస్థితులు ఏర్పడ్డాయి. బ్యాంక్ సేవలు ప్రజలకు మెచ్చేలా ఉండాలి కానీ రిసికించుకునేలా ఉండకూడదని ఖాతాదారులు అంటున్నారు. మండలంలోని ఎస్బిఐ స్టేట్ బ్యాంక్ సేవలపైఉన్నతస్థాయి అధికారులు చొరవ తీసుకొని బ్యాంకింగ్‌సేవలనుప్రజలకు అనుకూలంగా అందేలా చూడాలని ఖాతాదారులు కోరుకుంటున్నారు.

# కల్తీ మద్యం డంప్ నిర్వాహకులను అరెస్టు చేయండి..

నాపై బురద చల్లడానికి సోషల్ మీడియాలో ప్రచారం దారుణం.. - దాసరిపల్లి జయచంద్రారెడ్డి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువులో జరిగిన కల్తీ మద్యం డంప్ నిర్వాహకులను వెంటనే అరెస్టు చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కల్తీ మద్యం పై ఉక్కు పాదం మోపాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఎక్సైజ్ అధికారులను కోరారు. గురువారం ఆయన సౌత్ ఆఫ్రికా నుండి వీడియో కాల్ ద్వారా మాట్లాడుతూ మొలకలచెరువులో బయటపడిన కల్తీ మద్యం డంప్ కొందరు గిట్టనివారు తనపై సోషల్ మీడియాలో ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లో గత పాలకులు ఇసుక, మైనింగ్, మట్టి, భూ కుంభకోణాలు చేశా రని వాటిపై నేను పోరాటం చేస్తున్నానని అలా ంటిది నాపై దుష్ప్రచారం నా నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. తంబళ్లపల్లె అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నానని నాకు ఎలాంటి మద్యం షాపులు ఎక్కడా లేవని నేను సౌత్ ఆఫ్రికాలో లిక్కర్



వ్యాపారం చేస్తున్నానని అలాంటిది మొలకలచెరువు సంఘటనకు నాకు సంబంధం ఏమిటని ఇప్పటికే కల్తీ మద్యం నిందితులను వెంటనే అరెస్టు చేసి లోతుగా దర్యాప్తు చేసి అసలైన నిందితులను పట్టుకోవాలని ములకలచెరువు ఎక్సైజ్ పోలీసులకు కోరినట్లు చెప్పారు. నేను నా వ్యాపార నిమిత్తం విదేశాలలో ఉన్న సమయంలో నా ప్రత్యర్థులు కుట్ర చేసి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని నిప్పులాగా బతుకుతున్న తనపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవని నేను ఎలాంటి వాడినో నా నియోజకవర్గ ప్రజలకు తెలుసునని కొట్టిపారేశారు.

# భక్తులకు వాసవాంబదేవి అలంకారంతో దర్శనం





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు స్థానిక ఆర్యవైశ్య సమాజంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యక పరమేశ్వరిదేవి వాసవాంబా దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రైల్వేకోడూరులోని ఆర్యవైశ్యులందరూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా మండలి ,ఆర్యవైశ్య సమాజం, కన్యకా పరమేశ్వరి దేవస్థానం సభ్యులందరూ పాల్గొనడం.

# రిటైర్డ్ హెడ్ మాస్టర్ సురేంద్ర రెడ్డి మృతి

మాజీమంత్రి పెద్దిరెడ్డి, మాజీ ఏపీ డైరెక్టర్ హరీష్ రెడ్డి నివాళులు

**పీలేరు మేజర్ న్యూస్** : శుక్రవారం సదుం మండలం, ఊటుపల్లి గ్రామానికి చెందిన తాత సురేంద్ర రెడ్డి (రిటైర్డ్ హెడ్ మాస్టర్) మరణించారు. ఈ వార్త తెలుసుకున్న వెంటనే , మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి ఊటుపల్లి గ్రామానికి చేరుకుని, వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ "సురేంద్ర రెడ్డి ఉపాధ్యాయునిగా పనిచేసిన సమయంలో అనేక మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వం, విద్యార్థుల పట్ల మమకారం ఆయన వ్యక్తిత్వంలో భాగంగా గ్రామ అభివృద్ధి పట్ల కూడా ఆయనకున్న ఆసక్తి మరువ లేనిది. ఆయన మరణం గ్రామానికి తీరని లోటు" అని అన్నారు. మాజీ ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ "సురేంద్ర రెడ్డి మా కుటుంబ పెద్దలతో చాలా సన్నిహిత సంబంధాలు కలిగిన వారు. ఆయన ఎల్లప్పుడూ మంచి మార్గదర్శకత్వం చూపేవారు. ఆయన మరణం మా అందరికీ వ్యక్తిగతంగాకూడాచాలా బాధాకరం అని అన్నారు.



సురేంద్రరెడ్డికుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని, ఈ కష్టకాలంలో మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ రెడ్డి, పెద్దిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, రాజన్న, కృష్ణాంజనేయులు, గండబోయినపల్లి శీన , ప్రసాద్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,గ్రామపెద్దలు,బంధువులు, అనేకమంది గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించారు.

# ఏపీఎండిసి మోడల్ స్కూల్‌లో అకస్మికంగా సెక్యూరిటీ గార్డ్ రవితేజ మృతి

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట ఏపీఎండిసి మోడల్ స్కూల్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న రవితేజ (27) అకస్మాత్తుగా మరణించాగా ,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జి ,కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆసుపత్రికి చేరుకొని రవితేజ మృతదేహాన్ని సందర్శించి, అతని హఠాన్మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు

ముక్కా రూపానంద రెడ్డి, అరవ శ్రీధర్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : గురువారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రైల్వే కోడూరులోని జాతిపిత గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, పార్టీ కార్యకర్తలు హాజరై గాంధీజీ యొక్క ఆహింసా, సత్యాగ్రహ మార్గం ప్రతిపాదనలను గుర్తిస్తూనివాళులుఅర్పించారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ జాతిపిత గాంధీ చూపించిన దారి ప్రజల జీవితాల్లో సాంత్వన, శాంతి, ఒకరికొకరు సహాయపడే బలాన్ని పెంపొందిస్తుంది. అటువంటి మహానేత జయంతి సందర్భంలో ప్రతి మనిషిగాంధీఆలోచనలనుజ్ఞాపకం చేసుకోవాలఅని అన్నారు. అదేవిధంగాఎమ్మెల్యేఅరవశ్రీధర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆలోచనలు సమాజంలో నిష్పక్షపాత, సానుకూల మార్పును తీసుకు



వస్తాయి. ఆయన మార్గదర్శకతను ప్రతి దినం మన జీవితాల్లో అమలు చేయడం అత్యవసరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజలకు గాంధీజీ జయంతి ఒక గొప్ప ఆధ్యాత్మిక సామాజిక సందేశంగా నిలిచింద న్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులుతో పాటు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నార్జాల నరేంద్ర పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు పట్టణంలోని బలిజ వీధి నివాసి అయిన డాక్టర్ నార్జాల నరేంద్ర ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మృతి చెందారు. గురువారం మృతిని పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో,156వగాంధీజయంతి సందర్భంగా గురువారం మధ్యాహ్నం టోల్గేట్ వద్ద గాంధీ విగ్రహానికి సిఐటియు నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్,చంద్రశేఖర్, మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తుల్లో గాంధీ గారు పాత్ర కీలకమైంది అన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి, దళితులను దేవాలయ ప్రవేశం చేయించారన్నారు. హిందూ ముస్లిం ఐక్యత కోరుకున్నారన్నారు. బ్రిటిష్ వారి విభజించు పాలించు విధానంలో భాగంగా పాకిస్తాన్ విడిపోయినప్పుడు, హిందూ ముస్లింలు, మత ఘర్షణలో వేలాది మంది చనిపోయినప్పుడు గాంధీ తీవ్రంగా దుఃఖించారన్నారు. మహిళలు వివక్షత కు వ్యతిరేకంగా పనిచేశార న్నారు. మద్యము మత్తు పానీయాలు వ్యతిరేకంగా పనిచేశారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, శాసనోల్లంఘన, క్విట్ ఇండియా ఉద్యమం, ఇలాంటి పోరాటాలు చేశారని కొనియాడారు. ప్రజా ఉద్య



మాలలో నాయకత్వం వహించారన్నారు. గాంధీ గారితో వామపక్ష సిద్ధాంత విభేదాలు ఉన్న, ఆయన చేసిన అనేక మంచి పనులను గౌరవిస్తామన్నారు. స్వాతంత్రంవచ్చిన తర్వాత, మహాత్మా గాంధీని, ప్రార్థనకు పోతున్న సందర్భంలో,1948 జనవరి 30న, ఆర్ఎస్ఎస్, మతోన్మాది, నాథూ రామ్ గాడ్సే, పిస్తోలతో కాల్చి చంపారన్నారు. రామ భక్తుడైన గాంధీ హరే రామ అంటూ ప్రాణాలు ప్రాణాలువదిలారుఅన్నారు. స్వాతంత్ర పోరాటంలో, బ్రిటిష్ వారితో లొంగిపోయిన, ఆర్ఎస్ఎస్, వారసులు, జాతీయ జెండాను గౌరవించిన వారు, హిందువుల కోసం పనిచేస్తూ ఉన్నాం చెప్పుకునేవారు, నిజమైన హిందువు, రామ భక్తుడైన గాంధీని, చంపిన వారు. హోం మంత్రి తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్, ఆర్ఎస్ఎస్ ను నిషేధించారన్నారు. మతంవ్యక్తిగతం, దాన్ని రాజకీయాల్లోకి తీసుకురావద్దని, గాంధీ కోరుకున్నరన్నారు. మత్తు పానీయాలకు, వ్యతిరేకంగా, సంపూర్ణ మధ్య నిషేధం కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా, లౌకిక రాజ్యాంగం కోసం నేటి యువత పోరాడాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్రంలో, ప్రధానమంత్రి, నరేంద్ర మోడీ , స్వాతంత్ర ఉద్యమంలో ఎటువంటి పాత్రలేని, దేశద్రోహానికి పాల్పడిన, ఆర్ఎస్ఎస్, వంద రూపాయల పోస్టల్ ఆర్డర్, వంద రూపాయల, రూపాయి కాయన్ని, విడుదల చేయడం, దుర్మార్గం అన్నారు. ఈ విధానం వల్ల దేశ ప్రజల్ని అవమానించడమే అన్నారు. తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల ఉపాధ్యక్షులు, లింగాలయానాదయ్య,సహాయ కార్యదర్శి, బండారు రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు, బొజ్జ శివయ్య, డివైఎఫ్ఐ నాయకులు పి.రాజేష్, పి.ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.